# తెలుగువాహిని

The newsletter of Western Australia Telugu Association Inc.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ఏప్రిల్, 2012**

ప్రియమైన తెలుగువారికి,

నమస్కారాభివందనాలు! తెలుగువారందరిని ఒక్క త్రాటి కింద చేర్చాలని, తెలుగువారందరిని సంఘటితం చేయడానికి సంఘం ఏర్పాటు చేయాలని చేసిన ప్రయత్నాలు ఇంకా మరువకముందే వాటా తన మొదటి వార్షికోత్సవాన్ని జరుపుకుంది. కాలం ఎంతో వేగంగా పయనిస్తోందనడానికి ఇది తార్కాణమేమో ! వాటా అధ్యక్షుడిగా ఈ సంతోషకరమైన వార్తను మీ అందరితో పంచుకోవడం నాకు ఆనందం కల్గిస్తోంది. విజయవంతంగా రెండో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న వాటా మరిన్ని కార్యక్రమాలను చేపట్టి తెలుగువారికి సహాయపడగలదని ఆశిస్తున్నాను. గత సంవత్సరం వాటా అనేక జనరంజక కార్యక్రమాలను నిర్వహించింది.



**భవానీ శంకర్ వాటా అధ్యక్షుడు**

**దీపావళి కార్యక్రమాలు:** వివిధ సాంప్రదాయలు, కట్టుబాట్లుగల దక్షిణభారత రాష్ట్రాల ప్రజలందరిని ఒక వేదికపై తీసుకుని వచ్చే బృహత్కార్యాన్ని వాటా విజయవంతంగా నిర్వహించింది. వివిధ దక్షిణ భారతీయ సంఘాలన్నింటిన్ని ఒక కూటమిగా చేర్చి దీపావళి వేడుకులను వాటా ముందుండి జరిపించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గోని మాకు సహకారాన్ని అందించిన ఇతర సంఘాల వారందరికి ఈ సందర్భంగా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రతి సంవత్సరం ఇదే విధంగా అందరం కలసికట్టుగా వేడుకులు జరుపుకోగలమని ఆశిస్తున్నాను.

**జనవరి 26 - ఐక్యతాదినోత్సవం:** ఒక్కొక్క అడుగే నిదానంగా ముందుకు వేస్తు వాటా తన అస్థిత్వాన్ని పదిలపర్చుకోవడానికి ప్రయత్నించింది. జనవరి 26 వాటా తన ప్రథమ వార్షకోత్సవాన్ని జరుపుకుంది. తెలుగు బాలబాలికచేత శ్రీ హరి శీల్లప్పగారు సరస్వతీ పూజ జరిపించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడల్లో పోటీలతోపాటుగా, రుచికరమైన, నోరూరించే ఆంధ్రా వంటకాలతో ఁఆనంద మేలఁను నిర్వహించాము. ఈ కార్యక్రమంలో అందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గోన్నారు.

**మార్చి 24 - ఉగాది వేడుకలు:** తెలుగువారందరికి ఎంతో ముఖ్యమైన ఉగాది పండుగకు వాటా కమిటీ కూడా ఎంతో ప్రాధాన్యతను ఇస్తుంది. అందుకే ఈ సంవత్సరం మార్చి 24న ఉగాది వేడుకలను జరుపుకుంది. ఈ సంస్కృతిక కార్యక్రమంలో ప్రదర్శించిన వైవిధ్యభరితమైన అంశాలు కల్చరల్ కమిటీ సభ్యులు సలిపిన కృషికి నిదర్శనము. పిల్లలు, పెద్దలు ఎంతో ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొని వీటిని విజయవంతం చేశారు. తెలుగువారందరిని ఇలా ఒక్క చోట చూడటం ముదావహం. తెలుగు కుటుంబాలను ఒకటిగా చేయటం ఒక విధంగా వాటా సాధించిన విజయమనే చెప్పాలి.

చివరగా, వాటాపై మీరందరు నమ్మకాన్ని ఉంచి, విజయవంతమైన కార్యకమాలను నిర్వహించటంలో సహకారాన్ని అందించినందుకు వాటా అధ్యక్షునిగా నేను, వాటా ఛైర్మన్ తదితర కార్యవర్గ సభ్యులు మీకు అభినందనలు తెలియ చేస్తున్నాం.

కృతజ్ఞతాభినందనలతో,

భవానీ సంభర

వాటా అధ్యక్షుడు

### ఈ సంచికలో...

| | |
|---|---|
| మన పండగలు | 2 |
| వాటా కార్యక్రమాలు | 4 |
| ఆధ్యాత్మికం | 3 |
| వాటా కార్యక్రమాలు | 5 |
| సాహితి | 6 |
| మెదడకు మేత | 9 |
| బాల వినోదిని | 8 |
| ఉగాది ప్రత్యేక కవితలు | 11 |

**వాటా కార్యవర్గం:**

*ఈరంకి మూర్తి*

ఛైర్ పర్సన్

భవానీ శంకరం

అధ్యక్షుడు

నాగేశ్వరరావు సేశెట్టి

సెక్రటరీ

ప్రసాద్ వన్నంరెడ్డి

కోశాధికారి

# మన పండగలు: శంకర జయంతి

**Shankara Jayanti** is the birth anniversary of Jagadguru Shankaracharya who is considered as the greatest philosopher in Hinudism and al the religions in the world. Shankara Jayanti is observed on Vaisakha Shukla Panchami, fifth day in bright half of Vaisakha masam.

Adi Shankaracharya, also known as Sankara Bhagavatpadacharya, was born in the 8th century AD at Kaladi in Kerala. Adi Shankara is the greatest Hindu saint and Indian philosopher who consolidated the doctrine of Advaita Vedanta. Adi Shankara's teachings were mainly based on Advaita (Nondualism) – or the unity of Brahman and the soul. Adi Sankaracharya is also regarded as an incarnation of Lord Shiva, who took the avatar to teach and guide the Hindu religion. Adi Shankara learned all of the scriptures and traveled through out India to help Hinduism regain strength and restore the study of the Vedas and other ancient scriptures.



Shankara was the first and foremost philosopher who explained the concept of "*Aatma*" (soul), "*Paramatma*" (divine soul), "*Vairagya*" (renunciation) and " *Moksha*" (salvation). He wrote Bhashyas or commentaries on all vedas and ithihasas like Bhagavad Gita. He established many *maths or peethas* all over India. He also wrote large number of Stotras (hymns). These range from *Bhaja Govindam to Dakhinamurthy Stotram, kaupeena panchakam to Nirvana shatakam.*

Shankaracharya established four 'mutts' or monastic centers in four corners of India and put his four main disciples to head them and serve the spiritual needs of the ascetic community within the Vedantic tradition. He classified the wandering mendicants into 10 main groups to consolidate their spiritual strength. Each mutt was assigned one Veda. The mutts are Jyothir Mutt at Badrinath in northern India with Atharva Veda; Sarada Mutt at Sringeri in southern India with Yajur Veda; Govardhan Mutt at Jaganath Puri in eastern India with Rig Veda and Kalika Mutt at Dwarka in western India with Sama Veda.

It is believed that Shankara attained heavenly abode in Kedarnath and was only 32 years old when he died.

## Significance of Akshaya Tritiya

Akshaya Tritiya falls on the third day of the bright half of Vaishakh month (April-May), when the Sun and Moon are in exaltation; they are simultaneously at their peak of brightness, which happens only once every year.

On Akshya Tritiya, a friend of Lord Sri Krishna, visited the Lord after a long time and offered rice flakes, which were given to him by his wife. Kuchela is poor and couldn't offer more than that to Lord Krishna. In return, Sri Krishna offered him the abundant wealth and prosperity. This is one incident that exemplifies the joy of giving and donating.

Lakshmi Puja or Kubera Lakshmi Puja is an auspicious ritual to perform on Akshaya Tritiya day as is the day of appointment of Kubera as the *Dhanadhipati.* In some regions in India Vishnua puja and Tulsi Puja are also performed on this day.

Akshaya Tritiya is also considered as Yugadi Thithi as Tretha Yuga was started on this day.  And also on this day Ganges, the sacred river, descended to earth from the heaven. It is also celebrated as the Parusurama Jayanthi, one of the *Dasavatar* of Vishnu.

Legend says, on this day Veda Vyasa and Lord Ganesha began to write Mahabharata. And also Godess Annapurna born on this day.

Legend also says, during the time of the Mahabhrata, when the Pandavas were in exile, Lord Krishna, on this day, presented them an 'Akshaya Patra,' a bowl which would never go empty and produce an unlimited supply of food on demand.

The Day of Akshay Tritiya is worshipped and said to be auspicious in Jainism because it is said to have established the very first "ahar charya" a methodology to prepare and serve food to Jain Monks.

Adi Shankara recited the *Kanaka Dhara Stotra* on this day for the sake of the poor couple at whose house he stopped for *Bhiksha* on the day and was offered the only available gooseberry in the house.

The word Akshaya, a Sanskrit word, literally means one that never diminishes, and the day is believed to bring good luck and success. There is no need to select a '*muhurat*' on this day as the entire day is devoid of malefic influences. Large number of marriages and several new beginnings take place on the day. The entire day is good for performing auspicious occasions.

## ఉగాది విశిష్టత

చిగురింతతో మొదలై, ఆకు రాలడంతో పూర్తయ్యే సంవత్సరచ్రకం జీవగమన వైఖరిని తెలియచేస్తుంది. చిగురింతలూ, శిశిరాలు జరిగినా వృక్షం అందే. సంవత్సరాలు గడుస్తున్నా జగతి అదే. సృష్టి స్థితిలయలకు సంవత్సరం ఒక ప్రతీక.

ఉగం, యుగం ఈ రెండు ఒకేఅర్థంతో ప్రయోగించిన శబ్దాలు. యుగానికి ఆది .. ఉగాది. కల్పాది కూడా ఇదే. ఈ శ్వేతవరాహకల్పం, చైత్రశుద్ధ పాడ్యమినాడు ప్రారంభమైనదని వరహమిహూరుని వచనం. సృష్టికర్తను ఆరాధించడం ఈ రోజున ప్రధానాంశం. కాలస్వరూపుడైన పరమాత్ముని అనుగ్రహాన్ని కాంక్షించే పర్వదినమిది.



***చైత్రమాసే జగద్బ్రహ్మ ససర్జ ప్రథమేహని*** అని శాస్త్ర ప్రమాణం.

ఉగం అనే మాటకు జంటనీ అర్థం ఉంది. రెండు ఆయనాల జంట అయిన సంవత్సరానికి ఆది .. ఉగాది.

**యుగాదికృత్, యుగావర్తో** .. అని విష్ణునామాలు. యుగానికి ఆరంభించినవాడు, యుగ చక్రాన్ని నడిపేవాడు భగవానుడేనని భారతీయ భావన. సర్వ ప్రపంచం కాలంపై ఆధారపడి ఉంది. ఆ కాలం భగవదధీనం. కాలానికి ప్రధాన స్వరూపం సంవత్సరం. ఈ సంవత్సరమే మళ్లీ, మళ్లీ ఆవృతమై యుగ, కల్పాది కాలచక్రంగా పరిభ్రమిస్తుంది.

***ఋతూనాం ముఖో వసంతః*** అని వేద వాక్యం. ఋతువులకు వసంతమే ముఖం వంటిది. కనుక ఋతుచక్రానికి మొదటిదైన వసంతానికి ఆది ఉగాది కావడం కాలపరమైన, ప్రకృతిపరమైన ఔచిత్యం. శీతోష్ణ వర్షాల తీవ్రతలేని వసంతమాసం సుఖప్రదం కనుకనే ***వసతి సుఖమస్మిన్నితి వసంతః*** అని పేరు నిర్వచించారు. సుఖంగా ఉండే కాలం వసంతం.

చిత్త, చిత్ర అనే పేర్లు కలిగిన నక్షత్రాన పూర్ణిమ వచ్చే మాసం చైత్రమాసం. దీనికి శాస్త్రరీత్యా మధుమాసమని పేరు. వసంత ఋతువుకు తొలి మాసమిది. మలిమాసమైన వైశాఖానికి మాధవ మాసమని పేరు. నక్షత్రరీత్యా చైత్రమాసం, స్వభావరీత్యా మధుమాసం.

సృష్టి చిత్ర నిర్మాణం చేసిన సమయంగల నక్షత్రమిది కనుక చిత్ర అనే పేరు వచ్చిందని కొందరు శాస్త్రకారుల మాట. రాక్షసవధతో ఈ నక్షత్ర శక్తికి సంబంధమున్న గాథ వేదం (తైత్తిరీయ బ్రాహ్మణం)లో కన్పిస్తుంది. చిత్తా నక్షత్ర సమయంలో చేసే ఈశ్వరారాధన దేవతాశక్తులకు బలానస్తుంది. లోకకంటకులైన అసురుల శక్తిని పరిమార్చుతుంది. ఈ నక్షత్రానికి దేవపతి అయిన ఇంద్రుడు అధిపతి అని శాస్త్రవచనం. ఇంద్ర శబ్దానికి *ప్రకాశస్వరూపుడు, ఐశ్వర్యమయుడు* అని అర్థాలు. ఇది పరమాత్మ నామమే.

***అగ్నిశ్చమ ఇంద్రశ్చమే, సోమశ్చమ ఇంద్రశ్చమే...*** అంటూ ఇంద్రసహితులైన దేవతలు శుభాలను కలిగిస్తారని వేదమంత్రం.

ఈ చైత్రమాసం తొమ్మిదిరోజులను వసంత నవరాత్రులుగా వ్యవహరిస్తారు. జగన్మాతను ఉగాది నుంచి తొమ్మిదిరోజులు ఉపాసించడం కాలమంతా కాత్యాయని కృప లభించాలని అంతర్యం. పరాశక్తి ఉమాదేవిగా హిమవత్పర్వత రాజపుత్రిగా చైత్రశుద్ధనవమినాడు మృగశిర నక్షత్రంలో ఉద్భవించిందని శివపురాణం, దేవీ భాగవతం తెలుపుతున్నాయి.

ఈ తిథినాడే శ్రీరామచంద్రుని ఆవిర్భావం. గౌరీ, రాములను సోదరీ, సోదరులుగా చెబుతారు. విష్ణుసోదరియైన పార్వతిని రాజరాజేశ్వరి రామ సహోదరి అని త్యాగయ్య కీర్తించారు. ఇరువురూ ఒకే తత్త్వానికి చెందిన స్వరూపాలు. లోకరక్షణకై ఆవిర్భవించిన రాక్షసాంతకులు, సుజన రక్షకులు.

ఈ చైత్రమాసమంతా సర్వదేవతా ప్రీతికరం. ఒక విధంగా సంవత్సర సూక్ష్మస్వరూపం ఈ తొలిమాసం తిథులన్నింటా గోచరిస్తుంది. అందుకే చైత్రశుద్ధ చవితి గణపతికి, చైత్రశుద్ధ షష్ఠి స్కంధునికి, ఏకాదశి విష్ణువునికి ప్రీతి. ఆయా దేవతలకు సంబంధించిన తిథులు ఈ మాసంలో శక్తిమంతంగా ఉంటాయి. ఆ తిథులలో ఆ దేవతల్ని ఆరాధిస్తే సంవత్సరమంతా పూజించిన ఫలం లభిస్తుందని శాస్త్రాలు చెపుతున్నాయి.

చైత్రశుద్ధ తదియనాడు మత్స్యావతారం జరిగినట్లు పురాణాలు చెపుతన్నాయి. ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న సంవత్సరానికి తొలినెల తొలినాడు, ఆరు ఋతువుల తత్త్వాన్ని, ఆరు రుచుల పదార్థంగా మలిచి, కాలస్వరూపుడైన పరమేశ్వరునికి నివేదించి ఆ ప్రసాదాన్ని ఆరగించడం మన సాంప్రదాయం.

ఋతుః సుదర్శనః కాలః అహః సంవత్సరోవాల్యః, అంటూ భగవానుని సంవత్సర స్వరూపునిగా ఆరాధించే సంస్కృతిలో సూర్యదేవునికి *సంవత్సరుడనే* పేరు కన్పిస్తుంది. అరవై సంవత్సరాల పేర్లు సౌరశక్తికి ప్రత్యేకతలే.

VISIONASIA
Best from Back Home. Everyday.
11
Call Australia Help Desk -
1300 286 786
www.visionasia.com.au

REGEN power
Sustainable Power Solutions

# వాటా కొత్త కార్యాచరణ కమిటీ సభ్యులు

వాటా వార్షిక సమావేశాలు నవంబర్ 13, 2011లో జరిగాయి. ఈ సందర్భంగా సభ్యులందరూ కొత్త కార్యాచరణ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. వీరితో పాటుగా ఇద్దరు స్టీరింగ్ కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. దాదాపు 60శాతం మంది సభ్యులు దాకా పాల్గోన్న ఈ ఎన్నికలకు శ్రీమతి భాను, శ్రీమతి రూప గార్లు రిటర్నింగ్ ఆఫీసర్లుగా వ్యవహరించారు. కొత్త సభ్యుల వివరాలు:

| వాటా కార్యాచరణ సభ్యులు | |
|---|---|
| **అధ్యక్షుడు** | భవానీ శంకర్ |
| **ఉపాధ్యక్షుడు** | శ్రీనివాస్ పల్లాడి |
| **సాధారణ కార్యదర్శి** | నాగేశ్వరరావు సేశెట్టి |
| **ఉప కార్యదర్శి** | లక్ష్మన్ గాదిరాజు |
| **కోశాధికారి** | ప్రసాద్ వన్నంరెడ్డి |
| **ఉప కోశాధికారి** | సందీప్ పల్నాటి |
| **కల్చరల్ కోఆర్డినేటర్** | ఆకెళ్ళ మంగ |
| **అసిస్టెంట్ కల్చరల్ కోఆర్డినేటర్** | శ్యాం గోకవరపు |
| **రెలిజియన్ కోఆర్డినేటర్** | హరి శీలప్ప |
| **అసిస్టెంట్ రెలిజియన్ కోఆర్డినేటర్** | కిరణ్ కుమార్ బండ్ల |
| **స్పోర్ట్స్ కోఆర్డినేటర్** | హనుమంతరావు పెనికలపాటి |
| **అసిస్టెంట్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్** | రమా కృష్ణంరాజు |
| **వెబ్ సైట్ కోఆర్డినేటర్** | సురేష్ మట్టా |
| వాటా స్టీరింగ్ కమిటీ కొత్త సభ్యులు | |
| వైస్ ఛైర్మన్ | హరిబాబు ఉత్తలూరు |
| ప్రాజెక్ట్ మేనేజర్ | అబూ షేక్ |

CommonwealthBank




ULTIMATE HOMES

Australia's First Bank.

ISC
FINE FOODS
THE INDIAN SPICE COMPANY
THE ORIGINAL & THE BEST

Luff & Barber
YOUR REAL ESTATE AGENT

# వాటా కార్యక్రమాలు



**ఆటవిడుపు--సోషల్ మీట్:** వేసవి సెలవలు దానికి తోడు భారతీయ, ఆస్ట్రేలియా దేశాల రిపబ్లిక్ దినోత్సవాలు అందరూ కలసి, మెలసి జాతీయ పండుగ జరుపుకోవడానికి సరైన అవకాశం. ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుస్తూ వాటా సోషల్ మీట్ ను నిర్వహించింది. జనవరి 26న జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా రెలిజియస్ కోఆర్డినేటర్ హరి శిలప్పగారు సరస్వతి పూజను జరిపారు. పిల్లలకు, పెద్దలకు ఆటవిడుపుగా అనేక ఆటలలో పోటీలు నిర్వహించారు. తెలుగు వనితలందరూ నడుములు బిగించి ఈ సందర్భంగా రుచికరమైన ఆంధ్రా వంటకాలను తయారు చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షలు శ్రీ భవానీ సంబరగారు మాట్లాడుతూ, తెలుగువారందరూ ఈ విధంగా కలుసుకుని జాతీయ పండుగను జరుపుకోవడం ముదావహం అన్నారు. చివరగా ఈ ఆటలలో విజేతలైన పిన్నలకు, పెద్దలకు బహుమతులను అందచేశారు.

**విజయవంతంగా దీపావళి వేడుకలు:** ఫోరం ఆఫ్ సౌత్ ఇండియా అసోసియేషన్ తో కలిసి వాటా దీపావళి వేడుకలను విజయవంతంగా నిర్వహించింది. వేల





సంఖ్యలో దక్షణాది రాష్ట్రాల వారు పాల్గొన్న ఈ కార్యక్రమానికి శ్రీ వికాస్ రాంబాల్ ముఖ్య అతిధిగా విచ్చేశారు. దక్షణాది సంఘాలు కలిసి అనేక సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయటంతోపాటు రుచికరమైన వంటకాలను కూడా వడ్డించి, భారతీయులనే కాక స్థానికులను కూడా రంజింపచేశారు. వాటా ఏర్పడి ఒక్క సంవత్సరమే అయినప్పటికీ, ఇతర సంఘాలను కూడా గట్టుకొని దీపావళి మేళాను విజయవంతంగా నిర్వహించటం ముదావహమని అతిధులు అభిప్రాయపడ్డారు.
వాటా తరుపున ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వారిలో ప్రశాంత్ రెడ్డి, ప్రసాద్ వన్నంరెడ్డి, లక్ష్మణ్ గాదిరాజు, నగేష్ సేశెట్టి, ప్రశాంత్ నల్లాన్ మరియు హరిబాబు ఉత్తలూరి ఉన్నారు.

**ఉగాది సంబరాలు:** శ్రీ నందననామ ఉగాదికి తెలుగువారందరూ కల్సి సాంప్రదాయరీతిలో స్వాగతం పలికారు. సాంప్రదాయ నృత్యాలతోపాటు, ఉగాది ప్రాశస్త్యాన్ని తెలిపే పాటలు, బాలీవుడ్, టాలీవుడ్ డాన్సులు, పాటలు, హాస్య గుళికలు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన తెలుగు కుటుంబాలన్నింటిని అలరించాయి. కాన్సలేటర్ జనరల్ ఆఫ్ ఇండియా శ్రీ సుబ్బారాయుడుగారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేశారు. సలాం నమస్తే వారు ఈ సందర్భంగా పిల్లలందరికీ ఉచితంగా ఫేస్ పెయింటింగ్ చేశారు. కాగా, హరి శిలప్పగారి పంచాగ శ్రవణం, కవి సమ్మేళనం ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. విద్యా, క్రీడారాంగాలలో ప్రతిభ కనపర్చిన బాల, బాలికలకు ఈ సందర్భంగా ఉగాది పురాస్కారాలను అందచేశారు. పురస్కారాలను అందుకున్నవారిలో, ప్రమోద్ వసంతరావు, ఆయుష్ సంభర, అమూల్య నల్లాన్, శ్రీ కృష్ణ ధర్మపూరి ఉన్నారు.



A fascinating day out for the family

# The GRAND INDIAN FOOD & FUN FAIR at Fremantle Grounds

*Dance, Music, Crafts, Games, Raffle (& more) extravaganza*

**FOOD ! FOOD ! FOOD !**

## Sunday 29 April 2012

## 10.30 am to 3.30 pm

**Venue : Esplanade Reserve – Marine Tce, Fremantle**

( Opposite Esplanade Hotel )

# INDIAN & ASIAN FOOD

*Thosai, Hopper, Puri, Chappati, Saffron Rice & Curry, Briyani, Mee Goreng, Rojak, Nasi Lemak, Samosa, Vadai, Curry puff, Indian Sweets, Special Iced coffee, Mango Lassi Ice Cream van and many many more*

**Admission Free – Everyone welcome**

**For Further Information & for advertising, contact :**

Dr Kunalan on 0410 423358

Jeya Kumar on 0408916658

Sanal Kumar on 0417 929 934

# సాహితి...

తెలుగు సాహిత్యంలో ఆచార్య ఫణీంద్ర ప్రవేశపెట్టిన వినూత్న ప్రక్రియ – "ఏక వాక్య కవితలు". 252 వాక్యాలతో "వాక్యం రసాత్మకం" అనే సంపుటిని ప్రచురించారు. ఆచార్య ఫణీంద్ర తన ఏక వాక్య కవితలలో అనేక విధాలైన వస్తువులను తీసుకొన్నారు. అనేక విధాలైన అభివ్యక్తులను అనుసరించారు. సౌందర్య వర్ణన నుండి తాత్వికత దాకా ఆయన ఆలోచనల పరిధి ఈ సంపుటిలో విస్తరించింది.

ఆ గ్రంథంలోని కొన్ని ఏక వాక్య కవితలు మచ్చుకు కొన్ని ఆస్వాదించండి.

* అక్షరాలు సంగమించి అర్థాన్ని ప్రసవిస్తాయి.

* హృదయం కదిలింది- కళ్ళ నుండి నీళ్ళు బొటబొటా !

* తన్నినా లాలించింది- తల్లి కదా!

* బాల్యంలో తల్లిపై, యవ్వనంలో భార్యపై, వృద్ధాప్యంలో కోడలిపై ఆధారపడే మగాడు ఆడదాన్ని అబల అంటాడేమిటి?

* ఆ కవి ఎన్ని రాత్రులను మింగాడో , పగలు సూర్యునిలా వెలుగుతున్నాడు.

* ఆ కుడ్య చిత్రం ఒక మౌన కవిత!

* బుగ్గపై సొట్ట – నవ్వు పువ్వు నెవరైనా కోసుకొన్నారేమో!

* పువ్వుల గుత్తులను కొమ్మలతో పట్టుకొని , నాట్య భంగిమలో నిలుచుంది తరువు.

* పడుకొన్న వాడు లేచి, తిరిగి, మళ్ళీ పడుకోడమేగా జీవితం.

* జీవితాంతం దేని గురించి పరుగెత్తావో, జీవితాంతంలో అది నీది కాదు.

* నింగిని, నేలను నీళ్ళ దారంతో ఒక్కటిగా కుట్టే దర్జీ – సముద్రుడు.

* కళ్ళ కిటికీల గుండా మనసు తొంగి చూస్తుంది.

* శిల్పి కల శిలలో ప్రతిఫలించింది.

* మట్టి మనిషవుతుంది ; మనిషి మట్టవుతాడు.

* నడుము తీగపై నాభి మొగ్గ!

* జీవితం– బ్లాక్ అండ్ వైట్ చిత్రం.

* కవి నా నామధేయం; నా కావ్యమే నా పరిచయం.

* ప్రేమించాను – త్యాగం నా భాష!

* వెచ్చదనం విలువ కన్నీటి నడుగు -

* భూమిపై మూడు పాళ్ళు నీళ్ళు , ఒక పాలే నేల- తరతరాల నుండి తాడిత, పీడిత ప్రజలెంత ఏడ్చారో ?

* ఆ కవి ఎన్ని రాత్రులను మింగాడో , పగలు సూర్యునిలా వెలుగుతున్నాడు.

* ఆ కుడ్య చిత్రం ఒక మౌన కవిత!

* బుగ్గపై సొట్ట – నవ్వు పువ్వు నెవరైనా కోసుకొన్నారేమో!

* పువ్వుల గుత్తులను కొమ్మలతో పట్టుకొని , నాట్య భంగిమలో నిలుచుంది తరువు.

* పడుకొన్న వాడు లేచి, తిరిగి, మళ్ళీ పడుకోడమేగా జీవితం.

* జీవితాంతం దేని గురించి పరుగెత్తావో, జీవితాంతంలో అది నీది కాదు.

* నింగిని, నేలను నీళ్ళ దారంతో ఒక్కటిగా కుట్టే దర్జీ – సముద్రుడు.

* కళ్ళ కిటికీల గుండా మనసు తొంగి చూస్తుంది.

* శిల్పి కల శిలలో ప్రతిఫలించింది.

* మట్టి మనిషవుతుంది ; మనిషి మట్టవుతాడు.

* నడుము తీగపై నాభి మొగ్గ!


* జీవితం– బ్లాక్ అండ్ వైట్ చిత్రం.

* కవి నా నామధేయం; నా కావ్యమే నా పరిచయం.

* ప్రేమించాను – త్యాగం నా భాష!

* వెచ్చదనం విలువ కన్నీటి నడుగు -

* భూమిపై మూడు పాళ్ళు నీళ్ళు , ఒక పాలే నేల- తరతరాల నుండి తాడిత, పీడిత ప్రజలెంత ఏడ్చారో ?









***మెదడకు మేత సమాధానాలు:*** 1. కళ్లు 2. చీమల బారు 3. ఉల్లిగడ్డ 4. పిడక 5. సవరం 6. జల్లెడ 7. ఆకాశం 8 ఉరుము 9 నిచ్చెన 10 దోశెలు 11. నీడ 12. పీత 13. మిరప చెట్టు 14. చాకలి, రోకలి, ఆకలి 15. కుమ్మరి ఆవం 16. బొమ్మరిల్లు 17. మొగలి పువ్వు 18. ఈత కాయ, పత్తికాయ, ఆముదం కాయ, ఎండ్రకాయ 19. చద్దిమూట 20. చందమామ

## Story time: *Ekalavya*

Eklavya is the story of young tribal boy. This story is a very important part of the Mahabharatha. It depicts the eagerness of a student to learn from his chosen Guru, without caring for what the consequences may be. It shows the students loyalty to his chosen Guru, who had refused to accept him. This story also shows how a person, however low he may be by birth can aspire for things seemingly beyond his reach.

Eklavya was a young tribal boy. He loved to accompany his father who was a tribal chief on hunting expeditions. One day he came across the gurukula (school) of Dronacharya. Drona was instructing the Pandavas and Kauravas in the art of warfare. Eklavya stood transfixed as he saw the wonders that a bow could do. He thought of the many times that he and his father had missed their aim, while hunting deer. These boys, he thought, never seemed to miss anything. Their teacher was teaching them all the tricks.

Eklavya asked his father about this grand looking man who was teaching the young boys. His father explained that the man he was seeing was none other than the great Dronacharya, who was famed for his prowess in warfare. He had been able to lift a ring, which had fallen into a well using thin blades of grass - such was his skill!

"Oh! How I wish I could learn from him," said Eklavya.

"Son, he has been engaged by Bhishma to teach the princes of the Kuru dynasty." Replied his father.

"I shall try," replied a stubborn Eklavya.

He went to Dronacharya, and asked him to accept him as a student. Drona refused, telling him that he taught only kshatriya, and Brahmin youth. A dejected Eklavya then took a decision. He would become the best archer, and his teacher would be Dronacharya. He went deep into the forest, which was his home and fashioned a statue of Drona out of clay. He worshipped this clay image and took it to be his Guru. He practiced with bow and arrows relentlessly and gradually became very good in the art of archery. All this time he never forgot to tend to his clay Guru.

One day, Eklavya heard a dog barking loudly. Seeing that the dog was distracting him, he took up his bow and shot five arrows into its mouth. He shot the arrows in such a way that the dog, though unhurt, could no longer close its mouth. It ran whimpering to Dronacharya's gurukula.



The princes and Drona saw the Dog and wondered who had shot the arrows in such a wonderful. After finding out that it was Eklavya, who said that he was Dronacharya's student, Arjuna was upset. He reminded Dronacharya of his promise that he would be the world's best archer. How could Dronacharya have taken up a tribal boy as his student and made him a better archer too, wondered Arjuna.

Drona went to Eklavya with all his students, where he saw the boy practicing in front of his clay image, which had fresh flowers around it. Eklavya ran to him and fell at his feet saying, "Guruji, thanks for coming here, after so many years of learning from your image, I have the good fortune of seeing you."

With his heart full of admiration for the young boy, Dronacharya said, "My boy, you have successfully completed your education. Now it is time for my Guru Dakshina. Will you give me whatever I ask of you?" Eklavya happily replied in the affirmative. Drona then said, "Eklavya, you made me your Guru even though I rejected you. For my Dakshina, give me your right thumb."

Eklavya looked at him amidst stunned silence, and then slowly but surely walked up in front of his guru's clay imaged, and taking out his knife, he cut of his right thumb. He knew he would never be the best archer now, as without the right thumb it is not possible to let go one's arrows.

**నీతి పద్యము**

గంగిగోవు పాలు గరిటడైననను చాలు
కడివడైననేమి ఖరము పాలు
భక్తి కలుగుకూడు పట్టడైనను చాలు
విశ్వదాభిరామ వినురవేమ.

*Gangi govu palu garitadainanu chaalu*
*Kadivedainanemi kharam palu*
*Bhakti kalugu koodu pattadainanu chalu*
*Viswadhaabhiraama vinuravema*

**Meaning**: A ladleful of a sacred cow's milk is enough. Of what worth is even a potful of donkey's milk. Even a little food given with respect is sumptuous. Beloved of the bounteous, Vemana, listen.

**భక్తి పద్యము**

శ్రీ రఘురామ చారు తులసీదళధామ, శమక్షమాది శృం
గార గుణాభిరామ, త్రిజగన్నుత శౌర్య రమాలలామ, దు
ర్వార కబంధరాక్షస విరామ, జగజ్జన కల్మషార్ణవో
త్తారకనామ, భద్రగిరి దాశరధీ కరుణాపయోనిధి

*Sri raghuraama charu tulasi daladhaama*
*Samakshamaadi Srumgaara guNAbhiraama,*
*trijagannuta Saurya ramaalalAma,*
*durvara kabamdharaakshasa virama,*
*jagajjana kalmashaarNavo ttarakanaama,*
*bhadragiri daaSaradhI karuna payonidhi*

**Meaning:** O rama, that wears garlands of tulasi leaves, one that has attributes like kshama and srungara, one whose might is praised in the three worlds, one who is beloved of rama (lakshmi), one who killed rakshasas like Kabandha, one who protects everyone, mangalam to you.

## మెదడకు మేత

**వినోదాత్మకమైన కొన్ని పొడుపుకథలు మీకోసం. విప్పండి చూద్దాం. విప్పలేకపోతే ఈ సంచికలోనే జవాబులు కోసం వెదకండి:**

1. అక్కా, చెల్లెలు అనుబంధం. ఇరుగు, పొరుగు సంబంధం. దగ్గర, దగ్గర ఉన్నారు, దరికి చేరలేకున్నారు.
2. అడవిలో సీత ముగ్గు వేస్తుంది.
3. అడ్డం కోస్తే చక్రం, నిలువు కోస్తే శంఖం
4. నిప్పుల గుండు తొక్కాను, గుప్పెడు బూడిద అయ్యాను
5. అప్పడం, గిప్పడం, నా అత్తగారి కొప్పులో కోతిపిల్ల
6. అర చేతిలో అర్వై తూట్లు
7. ఇంతింత గుడికాదు, ఈశ్వరుని గుడికాదు, కంచు గోపురం కాదు, అది కదలదు, మెదలదు
8. ఈడ ధమ,ధమ, ఆడ ధమ ధమ, మద్ది రేవులకాడ మరీ ధమ ధమ
9. ఉన్న చోట ఉండి పరుల దాటింతురు, పయనమైన అపుడే పయన మగుదురు, నాకు కాళ్ళు రెండు, తమరి కాళ్ళు రెండు
10. ఉరుములు మెరుపులు ఉచ్చిత పండు, తొంబై తిన్నా తొడిమలు లేవు
11. ఎక్కడైనను అంతను తిరుగు చుండు, పలికిన పలుకదు, నవ్విన నవ్వును, భయపడిన భయపెట్టును
12. ఎనిమిది కాళ్ళు, నాలుగు కొమ్ములు, అడ్డంగా నడుచును, అసుర కాదు, శిరసు తోకలేదు, జీవం మాత్రం ఉంది.
13. ఎక్కలేని చెట్టుకు గంపెడు కాయలు
14. ఊరిలో కలి, ఇంటిలో కలి, వంటిలో కలి
15. డబ్బు డబ్బున వాన కురిసె, గొయ్యి నిండా కుప్పతేలే, కుప్పకాలి అప్పు తీరె
16. ఇల్లు కాని ఇల్లు
17. ఇసుకలో ఇల్లు కట్టి, దంతాన తలుపుతీసి దబాన వడ్రంగి చెరువుకు నీళ్లకెళ్లింది
18. ఇక ఇక కాయ, పక పక కాయ, వేల పోయే కాయ, నెత్తి కెక్కే కాయ
19. ఇక్కడ కట్టిన కట్టు, ఇనుప కట్టు, మావూరి చెరువులో, మాయమై పోవు
20. ఇంతంత గుడికాయ, ఈ చుట్టూ గుడికాయ, చింతల్ల తోపులో బొంత మామిడికాయ, ఏమిచ్చి కొనగలరు వెలమదొరలు

# ఉగాది ప్రత్యేక కవితలు

## స్వాగతం ఉగాది — ప్రశాంత్ నల్లాన్

గత ఖర నామ సంవత్సరం తెచ్చింది నాలో కవిత్వం
గత ఖర నామ సంవత్సరం తెచ్చింది నాలో కవిత్వం
విలవిలాడింది ఒరిజినాలిటి
పలచబడింది పర్సనాలిటి
నలిగిపోయింది నెచురాలిటి
ఐనా వదలటంలేదు కొత్త పోకడల క్యూరియాసిటి
పెల్లుబికి వస్తోంది నాలోని కవి క్వాలిటి
వినండి మరి జాగ్రత్త గా.....
ఓం కారం ఒదిగి ఉన్న ఒడి లోంచి .. ఓం కారం ఒదిగి ఉన్న ఒడి లోంచి
సీస శార్దూల మత్తేభాల భాష వదిలి ...సీస శార్దూల మత్తేభాల భాష వదిలి
వలస వచ్చాను ఆంగ్ల బాష తోటి
ఆ దేశం నేర్పింది మధ్యే మధ్యే పానీయం సమర్పయామి
దానర్ధం ఈ దేశం నేర్పింది మద్యమ్ మద్యమ్ మద్యలో పానీయం సమర్పయామి (స్పేస్ యువర్ డ్రింక్)
నా ఈ చిన్ని ప్రయత్నం
సీసా మద్యం లోంచి సీస పద్యం పుట్టించాలని
ఓ కారం (ఆస్ట్రేలియా) లోంచి ఓం కారం ధ్వనింపజేయాలని
ఈ నందనం మనందరికి ఆనందం తేవాలని
మీ వాటా కవి - ప్రశాంత్ నల్లాన్

## విజయం —మాధవి మెరెడ్డి

తీయని జ్ఞాపకాల గతమైన నిన్న,
షడ్రుచుల కలయికతో నేడు,
ఊహకు అందని రేపు...మోసుకువచ్చెను మరో ఉగాదిని............
చెంతకొచ్చి చింతలన్ని తీర్చె శుభములన్ని
సుముకుర్చే నందన యుగాది
దీపపు కాంతులలో, బోసినవ్వుల వెలుగులతో
తెచ్చింది తెచ్చింది చక్కని ఈ సాయంత్రాన్ని
నచ్చింది నచ్చింది ఈ కవితల "గాది"
చెరిగిపోని చిరునవ్వులతో,
ఆత్మీయతను అలంకరించుకుని,
అసమానతలను తొలగించుకుని,
స్నేహాన్ని నింపుకుని.....'వాటా' ఉగాది సంభరాల సాక్షిగా
మన ఈ ఉగాదిని కలిసి ఆహ్వానిద్దాం నందన!...........ఉగాదిని

## ఒక చుక్క- ఆకెళ్ళ వెంకట్

ఆకాశంలో పొడిచింది తోకచుక్క
అడివిలో మూలిగింది గుంటనక్క
పొదల్లో పొంచి ఉన్నది పోలీసు కుక్క
వీధిలో వయ్యారంగా నడిచి వెళుతోంది
ఒక పోట్టిలాగుల తెల్లచుక్క
నిలిపాను ఆ చుక్క పై కళ్ళు తిప్పుకోక
నిలిపాను ఆ చుక్క పై కళ్ళు తిప్పుకోక
వచ్చింది ఒక టికెట్ ముక్క
దానితో పడింది క్రెడిట్ కార్డుకి
ఒక పెద్ద బొక్క
అన్నన్నా ఎంత పని చేసింది
పోట్టిలాగుల చుక్క........

## స్వాగతం - సౌమ్యశ్రీ రాళ్లభండి

కోయిల కూజితాలు వసంతానికి స్వాగతమన్నాయి
లేలేత మామిడి పల్లవులు నామదిలో ఆశలు నింపాయి
నా జీవిత గమనంలో మరో వసంతం ముగిసిందని హెచ్చరించాయి

నిన్నటి గురించిన తలపెందుకు
రేపటి గురించిన భయమెందుకు
చెరగని చరిత్ర నాందికి
నేడొక్కటే చాలన్నాయి
కోయిల కూజితాలు వసంతానికి స్వాగతమన్నాయి

గడిచినకాలంలో గడించిందెంతన్నాయి
గల్లాపెట్టకాదు, గుండెలోతులు చూడమన్నాయి
నీవెన్నంటి నడిచే నీవారిని చూపమన్నాయి
ఆ తోడే లేనినాడు నీవు గరీబన్నాయి
కోయిల కూజితాలు వసంతానికి స్వాగతమన్నాయి

నువ్వు, నేను కాదు మనం అనమన్నాయి
పదిమందికి పనికొచ్చే పని ఒక్కటి చేయమన్నాయి
ఆనాడే .... ఆనాడే
నవవసంతానికి నిజమైన స్వాగతమన్నాయి





మీ వ్యాపార / సంస్థల
ప్రగతికి...

సులువైన మరియు విలువైన
మార్గం

అత్యధిక సభ్యులు కలిగిన
వాటా లో

ప్రకటనలు....

వివరాలకు వాటా

సెక్రటరీ లేదా ట్రెజరర్ ను
సంప్రతించండి






సరదాలకు..
సంతోషాలకు..
వేడుకలకు..
పరస్పర సహాయ
సహకారాలకు..
వ్యక్తిత్వ / సాహిత్య /
సాంస్కృతిక వికాసానికి
ఏకైక వేదిక: వాటా
సభ్యులు గా చేరండి.

వివరాలకు:
సెక్రటరి / ట్రెజరర్ లను
సంప్రదించండి


















© Copyright 2012 Western Australian Telugu Association